

ప్రదర్శనలో వన్‌గ్రామ్ గోల్డ్ జువెల్లరీని చూస్తున్న మహిళలు

కనువిందు చేస్తున్న చేనేత - హస్తకళ ప్రదర్శన

అల్లాపూర్, 19 ఆగస్టు (ఆంధ్రజ్యోతి): మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన 'హ్యాండ్‌లూమ్-సిల్క్ ఎక్స్‌పో' ప్రదర్శనకు వినియోగదారుల నుంచి విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకులు వికాస్‌జైన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అన్ని రకాల ఫ్యాషన్ వస్తువులను ఒకే వేదిక పైకి తీసుకొచ్చేందుకు 'హ్యాండ్లూమ్ సిల్క్స్ ఎక్స్‌పో సొసైటీ' ఏర్పాటైందన్నారు. వస్త్ర ప్రదర్శనలో భాగంగా చేనేత వస్త్రాలతో పాటు కశ్మీర్ సిల్క్స్, కళాఖండాలు, వన్ గ్రామ్ గోల్డ్ జువెల్లరీ, పేయింటింగ్స్, జ్యూట్ బ్యాగ్స్‌తో పాటు వివిధ రకాల గృహోపకరణాలు ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఆగస్టు 25 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని తెలిపిన వికాస్ జైన్, ప్రతి రోజూ ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే

మియాపూర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా మియాపూర్ డిజిటల్ ఫొటో స్టూడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వాల్మీకి, ఉపాధ్యక్షుడు రాజు, సెక్రటరీ విజయ్, జాయింట్ సెక్రటరీ గణేష్‌యాదవ్, ట్రెజరర్ అన్వర్‌ఖాన్, మీడియా పార్ట్నర్ మహేష్‌దావత్, ఏరియా ఇన్‌చార్జి హర్షతో పాటు పలువురు ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



ఆదిత్యనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న జగదీశ్వర్‌గౌడ్

మాదాపూర్ డివిజన్‌ను అభివృద్ధి చేస్తాం

మియాపూర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. సోమవారం మాదాపూర్ ఆదిత్యనగర్‌లో ఆయన స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులు పరిశీలించారు. కార్యక్రమంలో మునఫ్‌ఖాన్, రహీం, హనీఫ్, మహమ్మద్ ఖాజా, షోయబ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

'యూపీఎస్‌ఈ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయాలి'

రాయదుర్గం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 45 ఉద్యోగాలు జాయింట్, డిప్యూటీ సెక్రటరీ, డైరెక్టర్ స్థాయిలో నేరుగా లేటరల్ ఎంట్రీ ద్వారా నియమించడాన్ని ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జీకిరణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 45 పోస్టులను యూపీఎస్‌ఈ సివిల్‌సర్వీస్ పరీక్ష ద్వారా నియమిస్తే రాజ్యాంగం ప్రకారం అనుసరించాల్సిన రిజర్వేషన్ విధానం అమలు చేయాల్సి వచ్చేదన్నారు. ఆ రిజర్వేషన్ ప్రమాణాల ప్రకారం ఈ 45 పోస్టుల్లో 22, 23 మంది అభ్యర్థులు దళితులు, ఓబీసీలు, ఆదివాసుల వర్గాల నుంచి ఎంపికయ్యేవారని తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తిరిగి పరిశీలించి లేటరల్ ఎంట్రీ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కోరారు.

ఘనంగా కనకదుర్గా ఆలయ వార్షికోత్సవం

ఫతేనగర్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డు జవహర్‌నగర్ కాలనీలో ఉన్న కనకదుర్గా, కాళికాదేవి, శీతలాదేవి ఆలయ వార్షికోత్సవ పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం, రాఖీ పౌర్ణమి కావడంతో ఉదయం నుంచే భక్తులు కుటుంబసభ్యులతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఫతేనగర్ పుర వీధుల్లో ఊరేగించారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): వైద్యచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ఇద్దరికి మంజూరైన చెక్కులను సోమవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లబ్ధిదారుల కుటుబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండకు చెందిన సంజీవ్ కుమార్‌కు రూ.50 వేలు, మహంకాళినగర్‌కు చెందిన నాగశేషుకు రూ.60వేలు అందజేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్రైమ్ కట్టడికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జోన్ పరిధిలో క్రైమ్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నామని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎజంట్ డ్రగ్ రిసెర్చ్ సొల్యూషన్ పరిశ్రమ యాజమాన్యం రుద్రరాజు శ్రీనివాసవర్మ, సౌమ్య రుద్రరాజు దాదాపు రూ. 10 లక్షలు విలువ చేసే 32 సీసీ కెమెరాలను, దానికి సంబంధించిన వైర్లను పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ నేర కట్టడి చేసేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు, సీఐ విజయ్ వర్ధన్, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలున్న వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు. డివిజన్ పరిధికి చెందిన సిండికేట్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో సమావేశమైన ఆయన కాలనీలో ఉన్న సమస్యలను సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని త్వరతగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు కార్పొరేటర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కర్రెజంగయ్య, యాదగిరి పాల్గొన్నారు.

వినాయక మండపానికి భూమి పూజ

నిజాంపేట్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నిజాంపేట్‌లో నూతనంగా నిర్మిస్తున్న వినాయక మండపానికి డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలు అధికారుల అనుమతులతో నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందూముది రాజ్, రవి, సంజీవ్, శ్రీను, చంద్రప్రకాష్, రాజు, సిద్ధూసాయిరామ్, శ్రావణ్ పాల్గొన్నారు.

వేడినీటిలో పడిన చిన్నారి మృతి



అక్షర (ఫైల్)

పేట్‌బషీరాబాద్: వేడినీటిలో పడిన ఓ చిన్నారి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం రాత్రి మృతి చెందింది. పేట్‌బషీరాబాద్ అడ్మిన్ ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి మున్సిపల్‌లోని అశ్వినికాలనీలో సురేష్, రత్న దంపతులు నివాసం ఉంటున్నారు. సురేష్ కూలి పని చేస్తుంటాడు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఈనెల 9వ తేదీ ఉదయం 9 గంటలకు అక్షర(3)కు స్నానం చేయించేందుకు ఆమె తల్లి బాత్‌రూంలోని తీసుకెళ్లింది. సబ్బు లేకపోవడంతో ఇంట్లోకి వెళ్లి తెచ్చేలోగా పాప ఏడుపు వినిపించింది. రత్న వెళ్లి చూసేసరికి ప్రమాదవశాత్తు అక్షర వేడినీటి బకిట్‌లో పడిపోయింది. దీంతో తీవ్రగాయాలైన చిన్నారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి చనిపోయింది. కుటుంబ సభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఘనంగా 'రక్షాబంధన్'

(జోన్‌బృందం- ఆంధ్రజ్యోతి)

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్. రక్షాబంధన్ వేడుకలు సోమవారం శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. రాఖీపౌర్ణమి సందర్భంగా ప్రజాప్రతినిధులకు, ఎమ్మెల్యేలకు పలువురు మహిళలు రాఖీలు కట్టారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు పలువురు మహిళలు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వారికి రాఖీపండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌కు ఆయన అక్క యామిని వడ్డేపల్లి రాఖీకట్టి స్వీట్లు తినిపించారు.

● మాజీ మంత్రి కేటీఆర్‌కు..

రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసి రాఖీకట్టి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు రాఖీలు కడుతున్న మహిళలు



ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి రాఖీలు కడుతున్న మహిళలు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రాఖీ కడుతున్న వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి



కూకట్‌పల్లిలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ స్వగృహంలో రాఖీ కడుతున్న అక్క యామిని వడ్డేపల్లి



ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు రాఖీలు కడుతున్న డివిజన్ మహిళలు



ఆలిండియా అంబేద్కర్ యువ జన సంఘం గ్రేటర్ అధ్యక్షుడు కర్క నాగరాజుకు రాఖీ కడుతున్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి



షాపూర్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు ఆయన నివాసం వద్ద రాఖీలు కడుతున్న మహిళలు



రక్షాబంధన్ సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సీఐ నవీన్‌కుమార్, ఎస్సైలకు రాఖీలు కడుతున్న మహిళా ఎస్సై, కానిస్టేబుళ్లు



రాఖీ కట్టిన మహిళలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



తమ్ముడికి రాఖీ కడుతున్న కుత్బుల్లాపూర్ మండల మాజీ ఎంపీపీ సన్నా కవిత

బాచుపల్లిలో అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

నిజాంపేట్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని వాసవి కన్‌స్ట్రక్షన్ జరుపుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా 2022 నుంచి బాచుపల్లిలో వాసవికన్‌స్ట్రక్షన్ కోమటి చెరువును ఆనుకొని నిర్మాణం చేస్తున్న సమయంలోనే ఎఫ్‌టీఎల్‌లో మట్టిని నింపడం, షెడ్డులు వేయడం, 8, 9 బ్లాకులు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల్లోనే నిర్మాణాలు జరుగడంపై అప్పట్లోనే ఇరిగేషన్ అధికారులపై పోలీస్ కేసు నమోదైందన్నారు. దీనికి తోడు వాసవి కన్‌స్ట్రక్షన్‌కి గత ప్రభుత్వ హయాంలో హెచ్‌ఎండీఏ, ఇరిగేషన్ అధికారులు సహకరించడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా 8, 9 బ్లాకులకు అనుమతి ఇచ్చారన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్

హెడ్‌కానిస్టేబుల్ యాదయ్యకు సన్మానం

చందానగర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ సీసీఎస్ హెడ్‌కానిస్టేబుల్ సీహెచ్ యాదయ్యకు ఇటీవల రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డు రావడం పట్ల చందానగర్ లయన్స్‌క్లబ్, హోప్‌ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ విజయ్‌కుమార్ హెడ్‌కానిస్టేబుల్ యాదయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి రూ.10 వేలు ప్రోత్సాహకం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెడ్‌కానిస్టేబుల్ యాదయ్య చైన్‌స్నాచర్‌తో ఘర్షణ సమయంలో కత్తిపోట్లకు గురైనపటికీ ధైర్యంగా పోరాడడం గొప్ప విషయమన్నారు. ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ దేశంలోనే మొట్టమొదటి హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు దక్కడం గర్వంగా ఉందన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు బసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి భూషన్‌రెడ్డి పాల్గొన్నారు.



యాదయ్యను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

డి సన్స్ పటోలా ఆర్ట్ వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1లో లేబుల్స్ పాప్- అప్ స్పేస్‌లో డి సన్స్ పటోలా ఆర్ట్ వస్త్ర ప్రదర్శనను సామాజికవేత్త బినా మెహతా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "విభిన్నమైన హ్యాండ్లూమ్ చీరలతో పాటు పటోలా ఆర్ట్ చీరలు, డిజైనర్ వేర్ వస్త్రోత్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమన్నారు. నేటి తరం ఫ్యాషన్ ప్రియులకు నేరుగా వీవర్ నుంచి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రతి ఒక్కరూ సందర్శించాలని సూచించారు. డి సన్స్ పటోలా ఆర్ట్ ఎక్స్‌పో నిర్వాహకుడు భవిన్ మక్వానా మాట్లాడుతూ నేత కార్మికులను ప్రోత్సహించడంతో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ప్రదర్శన ప్రధాన సామాజిక లక్ష్యమన్నారు. రాజ్‌కోట, పటోలా దుపట్టా, పటోలా శాలువాలు, సింగిల్ పటాన్ చీరలు, సింగిల్ పటోలా దుప్పట, పటాన్ పటోలా చీరలు, సిల్క్ టిష్యూ పటోలా వంటి 2వేల రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీలు తమ ఉత్పత్తులను వివిధ రాష్ట్రాల నుంచి ప్రదర్శిస్తున్నాయని, ఈనెల 27వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగుతుందని వారు తెలిపారు.



ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న సోషలైట్ బినా మెహతా

ఏఐఏవై సంఘం బాలానగర్ అధ్యక్షుడి నియామకం

బాలానగర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం (ఏఐఏవై) బాలానగర్ డివిజన్ అధ్యక్షుడిగా ఫిరోజ్‌గూడకు చెందిన ఎడ్ల నితీష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ నియామకపు ఉత్తర్వులను సంఘం జాతీయ కో ఆర్డినేటర్ యస్.వరుణ్‌కుమార్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నితీష్‌కుమార్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో తనకు పదవిని కట్టబెట్టిన యువజన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్‌కుమార్, గ్రేటర్ అధ్యక్షుడు కర్కనాగరాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, రాష్ట్ర కోశాధికారి ప్రమోద్‌కుమార్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు వినయ్‌కుమార్, నరేష్, ప్రభుదాస్, శంకర్, ఫణీంద్ర పాల్గొన్నారు.

రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేస్తే కేసులు

నిజాంపేట్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేస్తూ ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులకు గురిచేయొద్దని మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. సోమవారం బాచుపల్లిలోని కొకాకోలా కంపెనీ యూటర్న్ వద్ద ఎస్‌ఐ పి.నవీన్, ఆర్‌ఐ అనిత సిబ్బందితో కలిసి రాండ్ రూట్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో 23 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలను పట్టుకొని బాచుపల్లి లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్‌కు వాహనాలు తరలించారు. డ్రైవర్లపై కేసు నమోదు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధి లోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మెట్కాన్‌గూడలో ఉదయం 9 గంగల నుంచి 12 గంటల వరకు, శ్రీవెన్ ఎన్‌క్లేవ్, ఆదర్శనగర్, బాలాజీ లేఅవుట్, దేవ భూమినగర్, చిత్తారమ్మ దేవి టెంపుల్, 2 గంటల నుంచి 3 గంటల వరకు, మెట్కాన్‌గూడ, కృష్ణామహాలక్ష్మినగర్, శారదా కాలనీ, మోడీబిల్డర్స్, స్పెండర్స్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ చైతన్య భార్గవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించగలరని కోరారు.

ట్రాన్స్‌జెండర్ హెల్ప్‌డెస్క్ నంబర్ 155326

ఓల్డ్‌మలక్‌పేట, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ శాఖలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రాన్స్‌జెండర్ హెల్ప్‌డెస్క్‌ను మూసివేశారు దానికి ప్రత్యామ్నాయంగా పీడబ్ల్యూడీ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌జెండర్స్ తమ సమస్యలను 155326 నంబర్‌కు తెలియజేయాలని సంబంధిత అధికారులు సూచించారు.

జనవరి 18 నుంచి జేకేప ఇంటర్‌నేషనల్ టోర్నమెంట్

రాయదుర్గం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 50 ఏళ్ల వేడుకలను పురస్కరించుకుని గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో వచ్చే ఏడాది జనవరి 18 నుంచి 22వ తేదీ వరకు ఇన్విటేషనల్ ఇంటర్‌నేషనల్ కరాటే టోర్నమెంట్ 2025ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు జేకేప హెడ్‌క్వార్టర్ ఇన్‌స్ట్రక్టర్ సెవెన్త్‌డన్ టకూయా తనియామ సిహాన్ తెలిపారు. జపాన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ సెవెన్త్‌డెన్ ఆనంద్ రత్న సిహాన్, జేకేఏఐ తెలంగాణ రాష్ట్రం చీఫ్ ఇన్‌స్ట్రక్టర్లు సెన్సై రాపోలు సుదర్శన్, దయానంద్‌కుమార్ వెల్లడించారు. సోమవారం నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లోని శరటన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. భారత్‌లో జపాన్ కరాటే అసోసియేషన్‌ను ప్రారంభించి 50 ఏళ్లు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

గంటపాటు కురిసిన భారీ వర్షం

● ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు
● చెరువులను తలపించిన రహదారులు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గంట పాటు కురిసిన వర్షానికి జీడిమెట్ల డివిజన్‌లోని ప్రసన్ననగర్ కాలనీ, శ్రీనివాస్‌నగర్, నందిని మెడికల్ హాల్ చౌరస్తా సమీపంలో, వెంకన్న హిల్స్ కాలనీల్లో రహదారులు జలమయం అయ్యాయి. రోడ్లు చెరువులను తలపించాయి. వెంకన్న హిల్స్ రెండు వీధుల్లో ఇళ్లల్లోకి వర్షపునీరు వచ్చి చేరింది. ప్రధాన రహదారులపై నిలిచిన వర్షపు నీటితో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతో భారీవర్షం కురిసనప్పుడల్లా వర్షపునీరు, మురుగు నీరు రహదారిపై నిలువడంతో మోకాలు లోతు నీళ్లలో ప్రయాణించవలసి వస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నందిని మెడికల్ హాల్ సమీపంలో నిర్మించిన నాలాలోకి నీళ్లు వెళ్లకుండా రహదారిపై నిలుస్తున్నాయని ఆప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు శ్రీనివాసనగర్ నుంచి చింతల్ ప్రధాన రహదారికి వెళ్లే ఓ వీధిలోకి వరద నీరు వెళుతుండేది. ఇటీవల ఆ వీధిలో రోడ్డును ఎత్తుగా వేయడంతో వర్షపు నీరు రోడ్లపై విపరీతంగా నిలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై నీరు నిల్వకుండా చూడాలని కోరుతున్నారు.



శ్రీనివాసనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో నందిని మెడికల్ హాల్ వద్ద చెరువును తలపిస్తున్న రోడ్డు

భార్యతో గొడవ పడి వ్యక్తి అదృశ్యం

బాలానగర్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): భార్యతో గొడవపడి అన్న ఇంటికి వెళ్లిన తమ్ముడు అదృశ్యమయ్యాడు. అదృశ్యమై రెండు నెలలు గడిచినా అతడి ఆచూకీ తెలియకపోవడంతో బాలానగర్ పోలీసులు అతడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. జగద్గిరిగుట్ట ప్రసన్ననగర్‌లో నివాసముండే యూ. శ్రీనివాస్‌రెడ్డి(39)కి భార్య ఉషారాణికి జూన్ 6న గొడవ జరిగింది. దీంతో అలిగి బాలానగర్‌లో నివాసముంటే తన సోదరుడు రామిరెడ్డి ఇంటికి అదే రోజు రాత్రి వెళ్లాడు. రెండు రోజులు అక్కడే ఉన్నాడు. జూన్ 8న డ్యూటీకి వెళ్లి తిరిగి వచ్చిన అన్న వదినలకు శ్రీనివాస్‌రెడ్డి కనిపించలేదు. తమ్ముడి ఆచూకీ కోసం అన్న రామిరెడ్డి స్నేహితులు, బంధువుల ఇళ్లలో వెతికినా ఎలాంటి సమాచారం దొరక లేదు. దీంతో తమ్ముడి ఆచూకీని కనిపెట్టాలని జూలై 5న బాలానగర్ పోలీసులకు అన్న ఫిర్యాదు చేశాడు. రెండు నెలల నుంచి కేసు దర్యాప్తు చేస్తున్న బాలానగర్ పోలీసులకు అదృశ్యమైన శ్రీనివాస్‌రెడ్డి ఆచూకీ లభించలేదు. సమాచారం ఇవ్వాలనుకునే వారు 94906 17114, 87125 68201 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని సీఐ నవీన్‌కుమార్ సూచించారు.

కిలిమంజారోను అధిరోహించిన నగర విద్యార్థి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ప్రీతం గోలి(16) మౌంట్ కిలిమంజారోను అధిరోహించాడు. నగరం నుంచి ఈ ఫీట్‌ను సాధించిన అతి పిన్నవయస్కునిగా రికార్డులకెక్కాడు. ఎనిమిది రోజుల పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం తట్టుకుని మౌంట్ కిలిమంజారోను జూలై 17న అధిరోహించినట్లు ప్రీతం తెలిపారు. ప్రస్తుతం 12వ తరగతి చదువుతున్న అతను సత్యరూప్ సిద్ధాంత్ మార్గదర్శకత్వంలో నలుగురు క్లైంబర్స్‌తో ఈ యాత్ర పూర్తి చేశాడు. కిలిమంజారో పర్వతంపై జాతీయ పతాకంతో పాటుగా ఎన్‌సీసీ ఫ్లాగ్, తన స్కూల్ ఫ్లాగ్స్‌ను ఎగురవేసినట్లు తెలిపాడు. ఈ పర్వతాన్ని అధిరోహించిన తొలి ఎన్‌సీసీ కేడెట్ కూడా తానే అని ఈ సందర్భంగా అతను వెల్లడించాడు.



జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న ప్రీతం తదితరులు